# అందరూ మహానుభావులే!

## యర్రంశెట్టి శాయి




### శ్రీ ఎన్టీఆర్

తెలుగువారు వీరు నటిస్తున్న అన్ని పాత్రను ఎంతో అభిమానిస్తున్నారు గానీ నిజానికి వీరు దగా పడ్డ తమ్ముని పాత్రలో బాగా రాణించారు. కుటుంబ పాలన అనే స్కీమ్ వీరి కిష్టమే గానీ ఆ పని శ్రీమతి ఇందిరా గాంధి కూడా చేయటం నచ్చదు.


**Feature Films, Plays, Star Trek, Different Strokes, Cartoons, World of Sports, Hum Log, Lucy Show, Science Magazine, Quiz**

***Without a TV you'll be missing all the fun excitement, laughter & lots of entertainment.***




**Solidaire**

**your best choice**

The most sought after economy model that gives you **deluxe features.**

A perfection in economy model with lockable **double shutters.**

యూనివర్సల్ ఎలెక్ట్రానిక్స్
6-2-29/3/10, లకిడికాపూల్,
అయోధ్య హోటల్ ఎదురుగా
హైదరాబాదు-500 004.
ఫోన్ : 226194

**Solidaire TV -that seldom fails!**

మంత్రి పదవులు వద్దనే వారికిస్తాననటం లోనూ, కావాలనుకునేవారికి పద్దటంలోనూ వీరు ఘటికులు.

కారణం ఏదేనా గానీ తెలుగు ఆడపడుచులకు, బీదా బిక్కీకీ అంతో ఇంతో సాయం చేయాలన్న కోరిక, డబ్బు ఖర్చవకూడదన్న అశాంతి!

తెలుగులో 'ఆత్మ గౌరవం' ఉన్న పదం కనిపెట్టిన డాక్టరేట్! అయితే ప్రస్తుతం ఇది ఆయన చేతిలోనే ఇరుక్కుపోయింది.

# శ్రీ పి.వి. నరసింహారావు




ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి జీవంపోసి ఆ తప్పుకి ప్రాయశ్చిత్తంగా కేంద్రంలో

మంత్రి అయిన మహానుభావులు వీరు. శ్రీమతి ఇందిరాగాంధికి తలలో నాలుక ఉండదు కాబట్టి - ఆ పాత్రకూడా వీరే నిర్వహిస్తున్నారు. వీరు ఎన్నో భాషలు తెలిసిన గొప్ప పండితులవటంచేత ప్రస్తుత రాజ్యాంగానికి తన స్వంత భాష్యం చెప్తున్నారు.

# శ్రీ తంగి సత్యనారాయణ

వీరు చిన్నప్పుడు పోల్‌వాల్ట్ ప్రాక్టీస్ చేయడంచేత-పెద్దయ్యాక పార్టీ పోల్‌వార్ట్స్ చేస్తున్నారు. వీరికి 'అయిడెంటిఫికేషన్ పెరేడ్స్' అంటే చాలా ఇష్టం! అందుకే దేశమంతా తిరిగి ఎవరి తరపున ఎంతమంది ఎమ్మెల్యేలుందీ, గుర్తుపెట్టి, సర్టిఫికెట్లు రాసి స్తూంటారు. ఎమ్మెల్యే అయిడెంటిటీ కార్డులు కిలోల్లెక్క సప్లయిచేయడం వీరి హాబీ!

స్పీకర్ పదవిని అమ్మి, మంత్రి పదవి కొని-రెండూ పోగొట్టుకున్నారు.

# శ్రీ రాంలాల్




వీరు లెఖ్ఖల్లో చాలా వీక్ పాపం! 56, 97 అంకెలకు తేడా తెలీదు. వీరికి మొదటి నుంచీ 'గద్దీ' అంటే అభిమానం. అందుకే హిమాచల్ ప్రదేశ్ అడవుల వ్యవహారంలో ఇరుక్కుపోయారు చాలాకాలం. వీరికి గద్దీ మీద ఉన్న ప్రీతిని గమనించి తెలుగు ప్రజలు గద్దీ బొమ్మలు చేసి అలంకరించారు.




వీరి పేరు చెప్తే చాలు పశువులు గడ్డి తినవు (తింటానికి గడ్డి మిగలదు కనుక)

ప్రస్తుతం వీరు స్వగృహంలో కూర్చుని "'అమ్మ' కోసమై వలలో పడె కి పాపం చినవాడు" అనే పాట వినిపించ ని రేడియోలో శ్రోతలు కోరిన పాటల కార్యక్రమానికి ఉత్తరాలు రాస్తున్నారు

## శ్రీ నాదెండ్ల.

విమానంలో కోపైలట్‌గా ఉంటూ, తన విమానాన్ని తనే హైజాకింగ్ చేయటం వీరికి హాబీ!

అతి స్వల్పకాలంలో అత్యధిక సంఖ్యలో ఫైల్స్‌మీద సంతకాలచేసిన ముఖ్యమంత్రిగా "గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"లో కెక్కాలని ఉందిగానీ, అసెంబ్లీలో గూండాయిజాన్ని పెద్ద ఎత్తున ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగా పేరెక్కుతుందేమోనని




భయంగా ఉంది.

ముఖ్యమంత్రులను పడగొట్టి తనే ముఖ్యమంత్రి అయ్యే స్కీమ్ పూర్తయింది గనుక ప్రస్తుతం ప్రధానమంత్రిని తొలగించి తనే ప్రధానమంత్రి అవ్వాలన్న స్కీమ్ తయారు చేస్తున్నారు.

ప్రస్తుతం వీరు ఏరోజు కారోజు తన ఫిరాయింపువార్లతో "ప్రజల్లో కొస్తాం" అంటూ తెలుగుప్రజల్ని బెదిరిస్తున్నారు.

## శ్రీ రామకృష్ణ హెగ్డే.

వీరికి సర్కస్ అంటే చిన్నప్పట్నించీ ఎంతో ఇష్టం! అందుకే తను తాడు మీద ఊగిస లాడుతూ నడుస్తూనే, పక్క తాడు మీద నుంచీ ధబేల్ మని కింద పడ్డ ఎన్టీఆర్‌కి సహాయం చేయగలిగారు. మెడికల్ చెకప్ కోసం విదేశాలు వెళ్ళాల్సి ఉందిగానీ అక్కడికి వెళ్ళిన వారికి స్వదేశం తిరిగి రాగానే శ్రీమతి ఇందిరాగాంధీ తన కాంగ్రెస్ (ఐ) కిట్‌తో ఆపరేషన్లు చేస్తున్నారని తెలిసి ప్రయాణం రద్దు చేసుకున్నారు. కానీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఆమె ఆపరేషన్ ఫెయిల్ కొట్టడం చూసి- మళ్ళీ విదేశీ చెకప్‌కి బయల్దేరుతున్నారు.

With best compliments from :

**Satyam Process**

PRISM OF PEERLESS QUALITY

COLOUR BLOCK MAKERS AND
COMMERCIAL ARTISTS

6-1-108/6, Lakdikapul
Hyderabad-500 004
Phone : 33970

With best compliments from :

***Udaya* Enterprises**

COLOUR CARTONS, BOX MAKERS
&
QUALITY PRINTERS

11-4-668/669, Hanuman Temple, Red Hills.
HYDERABAD-500 004
Phone : 220522




# శ్రీ అంజయ్య

మూడు నెలలకో ముఖ్యమంత్రి స్కీమ్ లో పనిచేసి రిటైరయిపోయి అజ్ఞాతవాసం గడుపుతూండే నాదెండ్ల నెల రోజుల ముఖ్యమంత్రి స్కీమ్‌లో రికార్డ్ బ్రేక్ చేసేసరికి మళ్ళీ పత్రికల్లో కొచ్చారు. రామ్‌లాల్ తయారుచేసిన "రాజ్‌భవన్ గణితబోధి" పుస్తకం అద్భుతమయినదని అందులో నే ముందుమాట రాశారు.

ప్రస్తుతం "'అమ్మా' అని అరచినా ఆలకించవేమమ్మా" అనే పాట వింటూ అమ్మ పిలుపు కోసం ఎదురు చూస్తున్నారు.

# శ్రీ ఎన్టీఆర్

వీరి దగ్గర అనేక రకాల గొడుగులున్నాయ్! ఏ ఎండకాగొడుగు పట్టడంలో వీరు సిద్ధహస్తులు.

అందమయిన హీరోయిన్ కోసం విలన్‌తో అనేక కత్తియుద్ధాలు చేసి అనేక కష్టాలు అనుభవించే పాత్రలద్వారా ముఖ్యమంత్రి అయ్యారు. ఇటీవల జయలలిత అనే కథానాయిక విషయంలో అసెంబ్లీయుద్ధాలు చేసి సోమసుందరం అనే విలన్‌ని బయటకు గెంటేశారు.

అంతేత ప్రస్తుతం కష్టాలనుంచి బయటపడి మళ్ళీ జయలలితను దక్కించుకునే ప్రయత్నంలో ఉన్నారు.

# శ్రీ నీలం సంజీవరెడ్డి

నమ్మినవారిని నట్టేటముంచటం వీరికి వెన్నతో పెట్టిన విద్యని నానుడి! ఆ విద్యనుపయోగించి రాష్ట్రపతిగా జనతాను నట్టేటముంచారు. కానీ అదేపద్ధతి రామ్‌లాల్ అవలంబిస్తే వారికి 'నీతిశతకం' వల్లించి వినిపించారు. ఎన్టీఆర్‌ని డిస్మిస్ చేయగానే అర్జంటుగా వీరు "డెమొక్రసీ—దాని పరిరక్షణ" అనే పుస్తకంచదివి స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. ప్రస్తుతం వీరు నేతి బీరకాయలో నేతిని వెతికి తీసే ప్రయత్నంలో ఉన్నారు.

దీపావళి శుభాకాంక్షలు

జ్యోతి మార్కెటింగ్ ఏజన్సీస్
బందరురోడ్డు, లబ్బీపేట,
విజయవాడ-10
ఫోన్ : 6486

అధునాతనమయిన ఎలక్ట్రిక్ బాయిలర్లు, కూలర్లు, గీజర్లు, ఇస్త్రీపెట్టెలు, స్టవ్‌లు, హాట్‌ప్లేట్లు, యిత్యాది నాణ్యత గలిగిన ఎలక్ట్రిక్ గృహపరికరములకు పేరెన్నికగన్నది

బజాజ్ వేకో
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు

జ్యోతి మార్కెటింగ్ ఏజన్సీస్